## వైసీపీ అభ్యర్థిగా డాక్టర్ సుధ

పోరుమామిళ్ల, జనవరి 24(ప్రభాతవార్త)



బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి డాక్టర్ దాసరి సుధ ఎంపికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వైసీపీ నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ బాణసంచా పేల్చా రు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ సుధకు నియోజకవర్గంలో మంచి పేరు ఉంది కాబట్టే మరళా ఆమెను ఎంపిక చేయడం జరిగిందని, మరోసారి ఆమె గెలుపునకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందుకు సహకరించిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి, పలువురికి స్థానిక వైసీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 25 జనవరి 2024


## వైసిపి నుండి టిడిపిలోకి వలసలు

కమలాపురం, జనవరి 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొండయపల్లె గ్రామ మాజీ సర్పంచు మహేశ్వరరెడ్డి వైసిపి నుండి నుండి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. రాష్ట్రంలో తెలుగుదేశం గాలి వీస్తోందని భవిష్యత్ అంత టిడిపిదే అందువల్ల టిడిపిలో చేరు తున్నారని, అదే విధంగా చం ద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ద్వారా చాల మందికి మేలు జరిగిందని పుత్తా నరసింహారెడ్డి గుర్తుచేశారు. ఈ పుత్తా చైతన్యరెడ్డి, లక్ష్మిరెడ్డి, సాయిరెడ్డి టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాల పైకప్పు ఊడింది

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**విద్యార్థిని తలకు గాయాలు .. రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాలపై నిర్లక్ష్యం**





నందలూరు, జనవరి 24 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గంలోని శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి సొంత మండలమైన నందలూరు మండల పరిధిలోని గొల్లపల్లె గ్రామంలో ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల గది పైకప్పు పెచ్చులూడి నాలుగో తరగతి చదువు తున్న విద్యార్థిని మీద పడడం జరిగింది. అందులో పెను ప్రమాదం తప్పి చిన్న గాయాలతో ఆ విద్యార్థిని తప్పించుకుంది. ఈ సంఘటనపై పాఠశాలకు వెళ్లిన విద్యార్థిని తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తమ బాధను వెలిబుచ్చారు. గత రెండు సంవత్సరాల నుండి ఈ పాఠశాల శిథిలావస్థలో ఉందని మండల అధికారులకు, నాయకులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్నా ఆలకించిన పాపాన పోలేదని, చిన్న ప్రమాదమై సరిపోయింది అదే పైకప్పు మొత్తం విద్యార్థులపై పడితే ఎవరు బాధ్యత వహిస్తారని వారు అంటున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాఠశాల అభివృద్ధి చేస్తున్నామని ప్రచారం చేస్తున్నారు. కానీ ఈ సమస్య ఆయన దృష్టికి వెళ్లలేదా? లేక ఉన్నతాధికారులు కప్పిపుచ్చారా? అని వారు అంటున్నారు. ఈ పాఠశాలకు అధికారులు, నాయకులు వచ్చి చూసి వెళుతున్నారు తప్ప ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఇలా అయితే మా పిల్లలను స్కూళ్లకు పంపలేమని వారు అంటున్నారు. ఈ విషయాన్ని ఎంఇఒ దృష్టికి తీసుకొనిపోగా ఎంఇఒ నాగయ్య మాట్లాడుతూ ఈ సమస్యని మేము గత సంవత్సరం జులైలో జిల్లా విద్యాశాఖ అధికారికి లేఖలు రాశామని వారి నుంచి మాకు స్పందన రాలేదని చెప్పారు. రెండుసార్లు మేము ఇదే విషయాన్ని తీసుకెళ్లినప్పటికి ఎటువంటి స్పందన లేదని అనడం కొసమెరుపు. మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి ఈ విషయం గురించి తెలుసుకొని వెంటనే సంఘటనపై ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**ఆడుదాం ఆంధ్రతో**

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం

**– ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రాయచోటిలో ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్**





రాయచోటి, జనవరి 24, ప్రభాత వార్త :

ఆడుదాం ఆంధ్రతో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సాహం కలుగుతోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, ఆర్‌డిఒ రంగస్వామి తదితర అధికారులు, నాయకులు ప్రారంభించారు. కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు నేడు ప్రారంభమైయ్యాయి. కబడ్డీ విభాగంలో రాయచోటి వర్సెస్ చిన్నమండెం ఖో ఖో విభాగంలో, రాయచోటి వర్సెస్ లక్కిరెడ్డిపల్లి వాలీబాల్ విభాగంలో, రాయచోటి వర్సెస్ సంబేపల్లి గర్ల్స్, రాయచోటి వర్సెస్ సంబేపల్లి బాయ్స్ పోటీలను వారు ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్‌ను కొంతసేపు ఆడి క్రీడాకారులను వారు ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపిన సీఎం జగన్ క్రీడలలో కూడా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలపా లన్న మహోన్నత లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. పారిశ్రామిక రంగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం నెంబర్ 1 స్థానంలో ఉందని, క్రీడల్లో కూడా రాష్ట్రం ముందంజలో ఉండాలన్నదే సీఎం జగన్ ధ్యేయమన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్స హించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులని కనుగొని వారిని పెద్ద వేదికకు పరిచయం చేయడం, క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించడమే సీఎం జగన్ లక్ష్యమన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో పోటీలకు నియోజకవర్గ స్థాయిలో ప్రైజ్‌మనీ రూ. 60వేలు, రాష్ట్ర స్థాయి ప్రైజ్ మనీ రూ. 5 లక్షలుగా ఉందని, రెండో ప్రైజ్ మనీ నియోజకవర్గ స్థాయిలో రూ. 15వేలు, జిల్లా స్థాయిలో రూ.30వేలు, రాష్ట్ర స్థాయిలో 3 లక్షలుగా నిర్ణయించారని, ఇక మూడో ప్రైజ్‌గా నియోజకవర్గ స్థాయిలో రూ. 5వేలు, రాష్ట్ర స్థాయిలో రూ. 10వేలు, రాష్ట్ర స్థాయిలో 2 లక్షలుగా నిర్ణయించారన్నారు. బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి నియోజకవర్గ ప్రైజ్ మనీ నియోజకవర్గ స్థాయిలో రూ. 20వేలు, జిల్లా స్థాయిలో 35వేలు, రాష్ట్రస్థాయిలో 2 లక్షలుగా నిర్ణయించారు. రెండో ప్రైజ్ మనీ నియోజకవర్గ స్థాయిలో రూ. 10వేలు, జిల్లా స్థాయిలో రూ.20వేలు, రాష్ట్ర స్థాయిలో రూ. 1లక్ష, మూడో ప్రైజ్ మనీ కింద నియోజకవర్గ స్థాయిలో రూ.5వేలు, జిల్లా స్థాయిలో రూ.10వేలు, రాష్ట్ర స్థాయిలో రూ. 50వేలుగా నిర్ణయించారన్నారు.

జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు పోటీలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, ఫయాజ్, అహ్మద్, రియాజ్, సుగవాసి శ్యామ్, సుగవాసి ఈశ్వర్, ప్రసాద్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, డ్వామా పిడి మద్దిలేటి, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, ఎంపిడిఒ మల్‌రెడ్డి, తహశీల్దార్ ప్రేమంత్ కుమార్, మున్సిపల్ ఆర్ఐ మల్లిఖార్జున, స్పోర్ట్స్ అధికారి చంద్రశేఖర్, ఆడుదాం ఆంధ్ర గేమ్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి నూకల నరసరాజు, కబడ్డీ కోచ్ షఫీ, డిఎస్డీఒ గౌస్‌బాష, ఫిజికల్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆసరా పొదుపు సంఘాలకు బాసట

**– నియోజకవర్గంలో 4 విడతల్లో మాఫీ అయిన మొత్తం రూ.108.97 కోట్లు**

**– వైఎస్ఆర్ ఆసరా సదస్సులో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**






రామాపురం, జనవరి 24, ప్రభాతవార్త

వైఎస్ఆర్ పొదుపు సంఘాలకు బాసటగా నిలుస్తోందని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన రామాపురంలో జరిగిన మండల వైఎస్ఆర్ ఆసరా 4వ విడత సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. వైఎస్ఆర్ ద్వారా రాయచోటి నియోజక వర్గంలో నాలుగు విడతల్లో రూ.108,97,16,863 మాఫీ అయిం దన్నారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధి పొందడం జరుగుతోందని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.2.50లక్షల కోట్ల నిధులను వివిధ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్తు, 108, 104, ఫీజు రీఎంబర్స్‌మెంట్ తదితర పథకాలు ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని కొనియాడారు. జగన్ పాలనలో అర్హతే ఆధారంగా అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందుతున్నాయని తెలిపారు. కులాలు, మతాలు పార్టీలకతీతంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. అనంతరం వైఎస్ఆర్ 4వ విడత చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడికోట జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకట రమణ, మాజీ రెస్కో ఛైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు రవిశంకర్‌రెడ్డి, బాబు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సర్పంచులు నాగభూషణరెడ్డి, వెంకటరెడ్డి, ఆంజనే యులు, శివయ్య, ఆయూబ్, వెంకటరామిరెడ్డి, మునీర్ బాషా, ఎంపీటీసీ రేఖం నారాయణ, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ రాజారెడ్డి, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు పరిశీలన

**– భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయండి**

**– అధికారులను ఆదేశించిన ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్**





రాయచోటి, జనవరి 24, ప్రభాత వార్త :

భాతర గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు పక్కాగా త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం రాయచోటిలోని పోలీస్ పెరేడ్ మైదానంలో భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు జిల్లా ఆడిషనల్ ఎస్పీ రాజ్ కమల్‌తో కలిసి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పరిశీలించారు. భారత గణతంత్ర దినోత్సవ వేడుక లను ఘనంగా నిర్వహించుటకు గ్రౌండ్, డయాస్‌ను, రెవెన్యూ, అధికారులు చక్కని అలంకరణతో సిద్ధం చేయాలన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధు లకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మైదానంలో ఏర్పాట్లను ఆయన పరిశీలించి తగిన ఆదేశాలు జారీ చేశారు. శాఖల ప్రగతిని చూపే శకటాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ వేడుకలను వీక్షించే విధంగా అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డీఓ రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసా ద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, జనవరి 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివద్దే ప్రభుత్వ ధ్యేయమని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పీలేరులో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బండ్లవంకలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివద్ది పథకాలను ప్రజలకు వివరిస్తూ లబ్దిదారులు పొందిన సాయాన్ని వలంటీర్ ద్వారా చదివి వినిపించారు. ప్రజల సమస్యలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వందకు వందశాతం పూర్తి చేశారన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ది చేయడమే ధ్యేయంగా సీఎం శ్రమిస్తున్నారన్నారు. ప్రధానంగా విద్య, వైద్య వ్యవసాయ రంగాల అభివద్ధికి విశేష కషిచేస్తున్నారని చెప్పారు. ప్రజలు గత ప్రభుత్వం చేసిన అభివద్ది ,ప్రస్తుత ప్రభుత్వం చేసిన అభివద్దిని చూసి ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వ దించాలని కోరారు. కార్యక్రమంలో స్తానిక వైసీపీ నాయకులు మహితా ఆనంద్, హబీబ్ బాషా, షాకీర్, నాగభూషణం, కిరణ్ నరసింహారెడ్డి, ఉదయ్ కుమార్, మండల స్థాయి నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైకాపా నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడి విగ్రహావిష్కరణ

రాజుపాళెం, జనవరి24, ప్రభాతవార్త



మండల పరిధిలోని వెలవలి గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు రావుల మునిరెడ్డి విగ్రహావిష్కరణ బుదవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అథిధులుగా మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి, డిజిపి తండ్రి అయిన శ్రీవిద్వాన్ డాక్టరు కసిరెడ్డి వెంకటపతిరెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ఆయన కుటుంబ సభ్యులు గ్రామస్తులు స్వాతంత్ర సమరయోధుడు రావులమునిరెడ్డి సేవలను కొనియాడుతూ, ఎంతో గర్వంగా మాగ్రామవాసిఅని చెప్ప కొంటూ గ్రామనికే తలమానికం అంటూ బావితరాలవారికి స్పూర్తిగా ఆయన విగ్రహంను ఎర్పాటు చేసి ఉత్సవ కార్యక్రమంను నిర్వహించారు. విగ్రహా ఆవిష్కరణలో పాల్గోన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ రావులమునిరెడ్డి సేవలను కొనియాడుతూ ఆనాడు నిస్వార్థంగా దేశం కోసం గాందీజీ పిలుపుతో నిజాయితీగా సేవలు చేసేవారని నేడు ఆపరిస్థితి లేద న్నారు. వరదరాజులరెడ్డి మాట్లాడుతూ నాటి ప్రజాసేవకు నేడు ప్రజాసేవకు తేడాను వివరించి దేశంకోసం పోరాడిన మునిరెడ్డి వెలవలి గ్రామనికే తలమాణికం అన్నారు. వెంకటపతిరెడ్డి మునిరెడ్డి విగ్రహా విష్కరణ చేసిపూల మాలతో సత్కరించి ఆయన దేశసేవకు ముందుకొచ్చి పోరాటంలో పాల్గోనటంతో పాటు జైలుకు వెళ్ళినాదన్నారు. ఆయనకు విహ్రం ఏర్పాటు చేయటమేకాదు స్మారక మందిరం నిర్మాంచాలని దానికి తనవంతుగా విరాళం అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు హనుమారెడ్డి, సుధాకరరెడ్డి, రామమునిరెడ్డి, రమణారెడ్డి, సురేంద్ర నాథరెడ్డి లాయర్ ముడిమేల కొండారెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణ రెడ్డి,దువ్వూరు ఎంపిపి జయచంద్రారరెడ్డి పాల్గొన్నారు.


పిల్లలను ఆటల్లోనూ ప్రోత్సహించండి : ఎమ్మెల్యే రాచమల్లు ...2లో

# బాబుతోనే భవిష్యత్తుకు గ్యారింటి

## మాజీ ఎమ్మెల్యే రమేష్

**మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ముఖ్య మంత్రిగా అధికారం చేపడితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని దిగువ కాశీరావుపేటలో బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ మోన్ పేస్టులను పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అదే విధంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడిగా పోటీ చేస్తున్నారని ప్రతి ఒక్కరూ ఆదరించి గెలిపించాలన్నారు. తట్టి వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు భవానిప్రసాద్,క్లసర్ ఇన్‌చార్జ్ చల్లా శ్రీనివాసులు, యూత్ ఇన్‌చార్జ్ నరసింహులు, మునిరాజా, మండల తెలుగుయువత అధ్యక్షులు రమణాయాదవ్, సహదేవ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల అరాచకాలపై ఆర్డీఓకు ఫిర్యాదు

## బివైఎస్ నాయకులు పునిత్

**మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :**



ప్రైవేటు, కార్పోరేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరుగుతున్న అన్యాయాలు, అరాచకాలపై బుధవారం బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ ఆర్డీఓ ఎంఎస్. మురళికి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యచికిత్సల పేరుతో ప్రజలను నిలువదోపిడి చేస్తున్నారన్నారు. దేవుడులాంటి డాక్టర్లే ప్రజలకు సేవ చేయాల్సిందిపోయి ప్రజలను దోచుకొంటున్నారని తెలిపారు. వైద్యాన్ని వ్యాపారంగా మార్చివేసి డాక్టర్లు కోట్లకు పడగలు ఎత్తుతున్నారన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల ఆసుపత్రుల్లో మరింత దోపిడి జరుగుతోందన్నారు. ఏ సమస్య మీద వెళ్ళినా ఐసియులో చేర్చాలంటూ తల్లిదండ్రులకు భయబ్రాంతులను చేస్తూ వేలాది రుపాయలు దండుకొంటున్నారన్నారు. ఆసుపత్రుల్లో జరుగుతున్న అరాచకపాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో నాయకులు సుధాకర్, నవీన్, ఆది, షరీఫ్, గొల్లపల్లె, శశి, బాలు, సాధిక్ పాల్గొన్నారు.

# దొంగ ఓట్లను తొలగించండి

## జనసేన నాయకులు ఆర్డీఓకు ఫిర్యాదు

**మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :**



మదనపల్లె నియోజకవర్గంలో దొంగ ఓట్లను తొలగించాలంటూ జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి బుధవారం ఆర్డీఓ ఎంఎస్.మురళికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీ పోలింగ్ బూతుల ప్రకారం ఓటర్ల జాబితా సర్వే చేసినపుడు ఓటర్ జాబితాలో ఒకే బూతులో, ఒకే డోర్ నెంబర్‌తో 30నుంచి 70వరకు ఉండడం గుర్తించామన్నారు. రాజకీయ పార్టీలు, రెవెన్యూ అధికారులపైన, బిఎల్‌ఓలపైన, ఎలక్షన్ అధికారిపైన ఎంత ఒత్తిడి తెచ్చినా దొంగ ఓట్లు తొలగించలేకపోతున్నారన్నారు. కొత్త లిస్టు వచ్చిన వెంటనే మరోసారి తనిఖీ చేసుకొని దొంగ ఓట్లను తొలగించాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగాల శివరామ్, అడపా సురేంద్ర, గ్రానైట్‌బాబు, రెడ్డమ్మ, సరోజ, కళ్యాణ్, చంద్రశేఖర్, జంగాల గౌతం, లక్ష్మినారాయణ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అడిగిన వారందరికి రామలక్షణ విగ్రహాలు

## టిడిపి నేత అమరనాథ్

**మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలోని గ్రామాల్లో అడిగిన వారందరికి సీతారామలక్ష్మణులు, ఆంజినేయ విగ్రహాలను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు కె.అమరనాథ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా నియోజకవర్గంలోని రామాలయాలకు ఉచితంగా రామలక్ష్మణ విగ్రహాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాలతో పాటు ఇతర గ్రామాల్లోని రామాలయాల్లో ప్రతిష్టించుకునేవారికి ఉచితంగా విగ్రహాలను అందజేస్తానన్నారు.కార్యక్రమంలో రాయల్‌గణి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మహాభారత నాటక ప్రదర్శన

**రామసముద్రం, జనవరి 24 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని గుంతలపేట గ్రామంలో వెలసిన ఆంజినేయస్వామి ఆలయం వద్ద నేడు మహాభారత అభినయ నాటక ప్రదర్శనను విజయవంతం చేయాలని హరికథ గాయకుడు చంద్రశేఖర్, టిటిడి విశ్రాంతి ఉద్యోగి నారాయణలు ఆద్వర్యంలో నాటకాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రమానికి కళాకారులు అందరూ వచ్చి పాల్గొనాలని తెలిపారు. విశ్రాంతి ఉద్యోగి నంది నాటకం అవార్డు గ్రహీత టి.నారాయణ, శ్రీనివాసయాదవ్, తిరుపతి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నియోకవర్గ స్థాయిలో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభం



పీలేరు,జనవరి 24 ప్రభాతవార్తః

ఆటల పోటీలను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోపాలకష్ణ ప్రారంభించారు. బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 20 టీమ్‌లు పాల్గొన్నాయని మొదటిరోజు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ 20 ఆటలు పూర్తైయ్యాయన్నారు. మరో రెండు రోజులు పాటు ఈక్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీఓలు డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి, గంగయ్య, వెంకటయ్య, షబ్బీర్, ఉపేంద్రరెడ్డి, పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో సత్తా చాటిన బాస్కెట్‌బాల్ ప్లేయర్లు నేషనల్ లో లలితకుమార్, పవర్ లిఫ్టు ఇంటర్నేషనల్‌లో శ్రీలక్ష్మీలను పీలేరు సర్పంచి జీనత్‌షఫీ డిప్యూటీ కలెక్టర్ ఘనత సాధించినటువంటి ఇద్దరు క్రీడాకారులకు దుశ్శాలువతో సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో నటరాజ క్రీడాకారులు కోచ్‌లు ,పాల్గొన్నారు.

# బిసి నాయకులు గెవన్నచే ట్యాబ్‌లు పంపిణీ



**రామసముద్రం, జనవరి 24 ప్రభాతవార్త :**

మండలంలోని దిన్నిపల్లె గ్రామం ఆదర్శపాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం బిసి నాయకులు గెవన్న, ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పభుత్వం ఏర్పడిన తరువాత ఏపిలనో విద్యారంగం డిజిటలీకరణ దిశగా జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తున్నారన్నారు. వారితోపాటు ఆదర్శ పాఠశాల చైర్మెన్ గుణశేఖర్‌నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంగజాతరలో పాల్గొన్న టిడిపి నాయకులు

**రామసముద్రం, జనవరి 24 ప్రభాతవార్త :**



మండలంలోని కురిజల గ్రామంలో గంగజాతరలో టిడిపి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, రాటకొండ మధుబాబు, విజయమ్మ, పూలమురళిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కచాన్స్ పేరుతో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి మోసం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు విజయగౌడ్, చిన్నస్వామి, మాజీ జడ్పిటిసి సుబ్బన్న, క్లస్టర్‌ఇన్‌చార్జ్ సీతయ్య, నమాజీ సర్పంచ్ బండెలశివప్ప, సలీం, మధు, నాయకులు పాల్గొన్నారు.

# మిట్స్‌లో జాతీయ బాలికా దినోత్సవం

**కురబలకోట, జనవరి 24 ప్రభాతవార్త :**



మిట్స్ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇంటర్నేషనల్ రిలేషన్స్ సీనియర్ మేనేజర్ విజయలక్ష్మి ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏదాది జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ బాలురు బాలికల మద్య అసమానతలను దూరంచేసేలా ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జరుపుకొంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంబిఏ విభాగాదిపతి డాక్టర్ గీతాదేవి, ఎంసిఏ విభాగాదిపతి డాక్టర్ కల్పనలు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

**కురబలకోట, జనవరి 24 ప్రభాతవార్త :**



కుటుంబ కలహాలతో చెరువులో పడి ఆత్మహత్య చేసుకొన్న మహిళ కురబలకోట మండలం అంగళ్ళు సమీపంలోని రామక్క చెరువులో మహిళ ఆత్మహత్య చేసుకొన్న సంఘటన జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. నకురబలకోట మండలం తెట్టు గ్రామ పంచాయితీ హరిజనవాడకు చెందిన మేకల ప్రసాద్ భార్య మేకల సుజాత(38) ఈనెల 19న ప్రైవేటు కళాశాలలో ఉద్యోగ రీత్యా వచ్చిందని తిరిగి ఇంటికి రాలేదంటూ 21న ముదివేడు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారన్నారు.

# ఇన్‌చార్జ్ ఎస్ఐగా తిప్పయ్యస్వామి బాధ్యతలు స్వీకరణ

**నిమ్మనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :**



అన్నమయ్యజిల్లా మండల కేంద్రమైన నిమ్మనపల్లెకు బుధవారం ఇన్‌చార్జ్ ఎస్ఐగా తిప్పయ్య స్వామి బాధ్యతలు చేపట్టారు. ఇతను కలకడ మండలం నుంచి బదిలీ కాగా, ఇక్కడ పనిచేస్తున్న రామక్రిష్ణ సంబేపల్లికి బదిలీ అయ్యారు. ఈన సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని నేరాలు, జూదాలపై ప్రత్యేక శ్రద్ద పెడుతామని తెలిపారు. నాటుసారా తయారీ, విక్రయాలను అరికడుతామన్నారు.

# కోళ్ళబైలు సచివాలయానికి తాళం

## సమస్యలపై మహిళలు నిరసన

**మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :**



మదనపల్లె రూరల్ మండలం కోళ్ళబైలు పంచాయితీ సర్పంచ్ ప్రజల సమస్యలు తీర్చడం లేదని స్థానిక పంచాయితీలోని మహిళలు బుధవారం సచివాలయానికి తాళం వేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఏ సమస్య కోసం సచివాలయానికి వెళ్ళినా సచివాలయ సిబ్బంది ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని, ఏదైనా అడిగితే నిర్లక్ష్య సమాదానం ఇస్తూ సెల్‌ఫోన్‌ను చూసుకొంటున్నారని తెలిపారు. అంతేకాకుండా కనీసం నీరు, రోడ్లు, పెన్షన్‌లు వంటి సమస్యలపై సర్పంచ్‌కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలపై మహిళలు నిరసన చేసి సచివాలయ సిబ్బందిని బయటకు పంపి సచివాలయానికి తాళం వేశారు. కోళ్ళబైలు పంచాయితీ బయ్యారెడ్డికాలనీ ప్రజలు పలు సార్లు సమస్యలపై సచివాలయానికి వచ్చినా సిబ్బంది పనితీరు సరిలేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ వెనక్కి వెళ్లిపోతున్నాయని తెలిపారు. మహిళలు ఆగ్రహానికి గురై సచివాలయానికి తాళం వేసి నిరసనలు తెలిపారు. ఈ నిరసనల్లో స్థానిక కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి నువ్వు దిగిపోవడమే మహిళలకు పెద్ద ఆసరా

## – వైకాపా గద్దె దిగిపోవడం ఖాయం : మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి

**రాయచోటి, జనవరి 24, ప్రభాత వార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగిపోవడమే మహిళలకు పెద్ద ఆసరా అని, ఆసరా అనే పేరుతో మోసానికి తెరలేపిన ముఖ్యమంత్రి నువ్వేనని, రాబోయే ఎన్నికల్లో గద్దె దిగిపోవడం ఖాయమని రాయచోటి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి నోరు తెరిస్తే అక్క చెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి ఆచరణలో మాత్రం మహిళలను నిట్ట నిలువునా మోసం చేస్తున్నాడని, జీతాలు పెంచమని అంగన్వాడీలు వేడుకొంటున్నా కక్షకట్టి ఉక్కు పాదం మోపిన చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డిదేనని, మళ్లీ ఆసరా కింద మహిళలను ఉద్దరిస్తాననడం సిగ్గుమాలిన చర్య కాదా అని ఆయన ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ 5 లక్షల వరకు వర్తింప చేశారని, వైసిపి అధికారంలోకి వస్తే 10 లక్షలు కూడా పెంచుతానని నమ్మించి తీరా అధికారంలోకి రాగానే 3 లక్షలకు కుదించి డ్వాక్రా మహిళలను మోసం చేయడం నిజం కాదా అని అన్నారు. మద్యం నిషేదం అని చెల్లెమ్మలకు చెప్పి రాష్ట్రంలో ఏరులై పారుతోందని, గంజాయి, గుట్కా రాజ్యమేలుతున్నాయని ఆయన తీవ్రంగా ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా, రాయచోటి పట్టణ అధ్యక్షులు ఖాదర్‌వలి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను అంబేద్కర్ చిత్రపటంతో విధిగా నిర్వహించాలి

**పీలేరు, జనవరి 24ప్రభాతవార్తః**



స్థానిక కడప రోడ్డులోని బీసీ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విధిగా అంబేద్కర్ చిత్రపటం ఉండాలని అన్నారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలు లో వచ్చిన రోజు కావున రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయజెండా ఎగురవేసే ప్రతిచోట కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, పాఠశాలలో మండల గ్రామ కార్యాలయాలలో జాతీయజెండాతో పాటు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి విధిగా ఉంచి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు దరణ్‌కుమార్, బాస్ కన్వీనర్ శ్రీనివాసులు, మహేష్‌యాదవ్, అశోక్‌కుమార్, పుష్పాలత, హేమలత, మస్తాన్, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవజాతి మణిహారం బాలిక

**పీలేరు, జనవరి 24 ప్రభాతవార్తః**



ఆరోగ్యకరమైన ఆలోచనలు బాలిక స్వాంతమైనప్పుడే మేలైన పురోగాభివద్ధి సాధ్యపడుతుందని డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన బాలికల పాఠశాలలో నిర్వహించారు. అమ్మాయి జన్మించేది ఆరోగ్యంగా సంపూర్ణంగా జీవించడానికేనని మేలైన అవకాశాలు అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయి ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ అన్నారు. డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ మేలైన మేధస్సు కోసం మంచి పౌష్టికాహారం తీసుకుని మీ స్వజాతిని కాపాడుకునే వనరులు మీరు కావాలని నేడు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, హెచ్‌ఈ కొండయ్య, శ్రీనివాసులు, భార్గవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

**కేవి.పల్లె, జనవరి 24 ప్రభాతవార్తః**



మండలంలోని సొరకాయలపేట హైస్కూల్ నందు జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ అన్నపూర్ణ మాట్లాడుతూ బాలికల యొక్క హక్కులు విద్య ఆరోగ్యం, సమానత్వం ఎదుగుదల గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు గురించి తెలియజేశారు. ఈకార్యక్రమానికి అంగన్‌వాడీ వర్కర్సు ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఉపాధ్యాయులు హాజరైయ్యారు.

# జగన్‌ను ఓడించేందుకు పులివెందుల ప్రజలు సిద్ధం



**పులివెందుల, జనవరి 24, ప్రభాతవార్త :**

రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌ను పులివెందుల ప్రజలు ఓడించేందుకు సిద్దంగా ఉన్నారని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. పులివెందుల మున్సిపాలిటీలో బుధవారం ఆయన సతీమణి లతారెడ్డితో కలిసి పుల్లారెడ్డి ఆసుపత్రి నుండి చిన్నన్న రూములు, గోపివిహార్ వీధి, నగరిగుట్టలో బాబుషూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశంకు వచ్చే ఎన్నికల్లో ఓటు వేయండి.. చంద్రన్న పాలనలో అభివృద్ధి వైపు అడుగులు వేద్దాం అని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో ఆయన మాట్లాడుతూ సొంత బాబాయినే చంపిన వారికి ఓట్లు వేసేందుకు పులివెందుల ప్రజలు సిద్ధంగా లేరని, పులివెందుల ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. పులివెందుల ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పడం ఖాయం అని వ్యాఖ్యానించారు. పులివెందుల ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారే తప్ప జగన్ ఆధిపత్యం కోరుకోలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో పులివెందులలో జగన్ ఓటమి తథ్యం అన్నారు. తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, తెలుగు యువత విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, వన్నూరప్ప, శ్రీను, బాషా, ఎన్నోబుల్ శ్రీను, ఆకుల ప్రసాద్, జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూధన్ రెడ్డి, రాష్ట్ర కార్మిక విభాగపు కార్యదర్శి నల్లగారి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టి నాయకులు మహబూబ్‌బాషా, ఖాసింవలి, దిగువపల్లె అమర్ పాల్గొన్నారు.

# క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**బద్వేలు, జనవరి24(ప్రభాతవార్త ):**



ఈ మద్య జరిగిన క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రిన్సిపాల్ కోలా జయశ్రీ తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్-2 పరీక్షలో 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని వీరిలో ముగ్గురు విద్యార్థులు నగదు బహుమతి పొందగా 12 మంది విద్యార్థులు బంగారు పథకాలు, సర్టిఫికెట్లు అందుకున్నట్లు ప్రిన్సిపల్ జయశ్రీ తెలిపారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చు అనడానికి నిదర్శనమే ఈ ఫలితాలు అన్నారు. విద్యార్థులలో పట్టుదల ఉండడం, అనుకున్న లక్ష్యాన్ని నెరవేరాలనే ఆకాంక్షతో విద్యార్థులు విద్యాబోధనలపై ప్రత్యేక దృష్టిపెట్టడం వలన క్యాట్ ఒలంపియాడ్‌లో ప్రభంజనం సృష్టించడం జరిగిందన్నారు. దీనివలన పాఠశాలకు మంచి పేరు తేవడమేకాకుండా తల్లిదండ్రులు గర్వంగా ఉండేలా విద్యార్థులు కష్టపడి ఫలితాలు సాధించారన్నారు. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.కార్యక్రమంలో ఏజీఎం రమణయ్య, జోనల్ కో ఆర్డినేటర్ మురళిధర్,అకడమిక్ డీన్ మణికంఠ,ప్రైమరీ ఇన్‌చార్జి షమీనా పాల్గొన్నారు.

# మద్యం మత్తులో లారీ నడిపి యువకునికి తీవ్రగాయాలు

**రైల్వేకోడూరు రూరల్, జనవరి 24 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజపురానికి వడ్డి హరిక్రిష్ణ అనే యువకుడు మంగంపేట నందు మిల్లులో పనిచేస్తూ భోజనానికి ఇంటికి వచ్చి తిరిగి మంగంపేటకు వెళుతున్న సందర్భంలో బొమ్మవరం క్రాస్‌రోడ్డు వద్దకు రాగా కెఏ01ఎజ 4844 నంబరు గల లారీ డ్రైవర్ పూర్తిస్థాయిలో మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై వస్తున్న హరిక్రిష్ణాను ఢీకొనడంతో యువకుడికి నడుగు విరిగిపోయిందని ఎస్ఐ డాక్టర్ నాయక్ తెలిపారు. అయితే లారీ నడుపుతున్న డ్రైవర్‌ను పట్టుకొని స్థానిక పోలీసుస్టేషన్‌లో అప్పజెప్పినట్లు వడ్డి హరిక్రిష్ణ బంధువులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 24, ప్రభాతవార్త:**



మండలంలోని రాయచోటి, వేంపల్లె రోడ్డు మార్గంలోని కోర్టు ఎదురుగా నేడు నిర్వహించబోవు వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఎదురుగా ఏర్పాటు చేయనున్న వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమాన్ని ఏర్పాట్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపిటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

**దువ్వూరు, జనవరి 24, ప్రభాతవార్త:**

మండలంలో గొట్లపు బావుల కింద కుందూ నది పరివాహక ప్రాంతాల్లో సాగు చేసిన వరి వాతావరణ పరిస్థితి వల్ల బోర్లలోని నీటి వల్ల పైరు ఎర్రగా కావడం, చనిపోవడం జరుగుతున్నాయని కావునా రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. పైరు ఎర్రగా చనిపోవడం జరిగితే 1 లీటరు నీటికి 19:19:19 10 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. జింక్ చిలామిన్ వాడాలన్నారు. వారంలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. వరి పైరుకు నీరు పారించి ఒక రోజులు ఆరబెట్టాలన్నారు. తెగుళ్ల ఉధృతి ఉన్న పొలాల్లో గ్రామ సహాయకులను సంప్రదించి నీటి నమూనాలు ఉండే వాటిని పరీక్ష నిమిత్తం పంపాలన్నారు. ఏమైనా లవణాలున్నాయో దాని ఆధారంగా సస్యరక్షణ చర్యలు తెలియజేయడం జరుగుతుందన్నారు. అలాగే వ్యవసాయ శాస్త్రవేత్తలను కూడా సంప్రదించి తగు సూచనలు పొందాలన్నారు.

# టీడీపీ నాయకుడు కొండారెడ్డి మృతి

**సంబేపల్లె, జనవరి 24, ప్రభాతవార్త:**



గిరిగింజకుంట గ్రామం టీడీపీ నాయకుడు కొండారెడ్డి బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాయచోటి టీడీపీ నాయకులు టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు, టీడీపీ నాయకుడు మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి, కొండారెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. కొండారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. ఓ మంచి నాయకుడిని పార్టీ కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గురువారం దిన్నెపల్లెలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రయాణికులను గమ్యం చేర్చడమే లక్ష్యం

**పీలేరు, జనవరి 24 ప్రభాతవార్తః**



రోడ్డుభద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం డిపోలో డ్రైవర్సుడే జరుపడమైనది. డీపో మేనేజరు బండ్లకుమార్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ని సంతోషంగా పలకరిస్తూ రోడ్డు భద్రత పాటిస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న డ్రైవర్‌ని అభినందిస్తూ వారికి ఒక రోజా పుష్పాన్ని ఇచ్చి స్వీట్లు పంచడమైనది. ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సులలో ఎంత మంది ప్రయాణికులు ప్రయాణించి వారి గమ్య స్థానాలకు ఎంతో మంది విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో తిరిగి ఎంతో మంది అత్యున్నత స్థాయిలో ఉన్నారని ప్రతిరోజు మీ గమ్యస్థానాలకు భరోసాగా నిలుస్తూ క్షేమంగా చేరవేస్తున్నది. ఆర్టీసీ డ్రైవరు అని మరువరాదు ఈవిషయం ప్రతి ఒక్కరికి తెలుసని ఇందులో భాగంగా ఈనెల 24వ తారీకు బుధవారం నిత్యం బస్సుల్లో ప్రయాణించే విద్యార్థులు ఉద్యోగస్తులు, ఇతర ప్రయాణికులు డ్రైవరు గారిని హ్యాపీ డ్రైవర్సు డే అని మనస్పూర్తిగా అభినందించారని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్యారేజీ ఇన్‌చార్జి హరినాథరెడ్డి, సీఐ సుబ్బమ్మ, బీఎస్ఎమ్ రెడ్డెప్ప, డ్రైవర్లుని అభినందించారు.

# బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

**గాలివీడు, జనవరి 24(ప్రభాతవార్త):**



ప్రస్తుత సమాజంలో బాలికలు అన్ని రంగాలలో రాణించాలని గాలివీడు అంగన్వాడీ సూపర్‌వైజర్లు సోని, తులసమ్మలు పేర్కొన్నారు. గురువారం స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షత చూపరాదని తెలిపారు. బాలికలకు 18 సంవత్సరాలు, బాలురలకు 21 సంవత్సరం పూర్తయిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలని తెలిపారు. అలాకాకుండా కనీస వివాహ వయసు దాటకుండా వివాహాలు జరిపినట్లయితే పెండ్లి జరిపిన తల్లిదండ్రులు వివాహంలో పాల్గొన్న వారు కూడా శిక్ష అర్హులని తెలిపారు. బాలికలకు మంచి భవిష్యత్తు కలదని కష్టపడి చదివి మంచి ప్రయోజకులు కావాలని తెలిపారు. అనంతరం బాలికల సమస్యలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగానిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు హైమావతి, లక్ష్మీదేవి, ఎంఎస్‌కె షబానా, కేజీబీవీ టీచర్లు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌నాయుడు



**రాజంపేట అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త**

అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సద్వినియోగమయ్యేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు పేర్కొన్నారు. బుధవారం వికాస్ భారత్ సంకల్పయాత్ర రాజంపేటకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కులమతాలకతీతంగా ప్రధాని మోడి నాయకత్వంలో అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చెప్పడం సరికాదని, కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు, మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్రరాజు, ఓబిసి మోర్చ రాష్ట్ర అధికారి ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, మున్సిపల్ మేనేజర్ శేషఫణి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల విజయోత్సవ సభ



లక్కిరెడ్డిపల్లె, జనవరి 24, ప్రభాతవార్త:

ఉద్యమం ద్వారానే అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చుకున్నారని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారిలు పేర్కొన్నారు. అనంతరం మూడు రోడ్ల కూడలి నుంచి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట కేకు కట్ చేసి స్వీట్‌లు పంచిపెట్టుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 42 రోజుల నుంచి అంగన్‌వాడీలకు వివిధ ఎపార్టీ సంఘాలు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రాయచోటి సీఐటీయూ నాయకులు శ్రీనివాసులు, బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు యుగంధర్, ఐసీడీఎస్ సీఐటీయూ నాయకులు ప్రభావతి, ఓబులమ్మ, శారద, రుక్మిణి నాగమణి, కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## రా.. కదలిరా సభను విజయవంతం చేయాలి

– భోజన వసతికి చురుగ్గా ఏర్పాట్లు



సంబేపల్లె, జనవరి 24, ప్రభాతవార్త:

జనవరి 27న అన్నమయ్య జిల్లా పీలేరులో చంద్రబాబునాయుడు నిర్వహించే రా కదలిరా సభకు కార్యకర్తలు, నాయకులు విరివిగా పాల్గొని సభను విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. బుధవారం సంబేపల్లెలోని టీటీడీ కల్యాణ మండపం ఎదురుగా ఉన్న స్థలంలో పీలేరుకు సభకు వచ్చే నాయకులు, కార్యకర్తలకు టిఫిన్, భోజన వసతి కల్పించడం జరిగింది. వాహనాలు పార్కింగ్, భోజనం తదితర అవసరాలకు స్థలం అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు నాగేశ్వర్‌నాయుడు, గోపాల్, వెంకటరామిరెడ్డి, కొండా భాస్కర్‌రెడ్డి, యువ నాయకులు అంచలరెడ్డి, ఈశ్వర్, రామాంజులురెడ్డి, తెదేపా నాయకులు దుద్యాల విష్ణువర్ధన్‌రెడ్డి, శేఖర్ రెడ్డి, పోలు రెడ్డప్ప, ఆలం సాబ్, నాగార్జున నాయుడు, కోళ్లఫారం సుబ్బారెడ్డి, మాదంబసింరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



దువ్వూరు, జనవరి 24, ప్రభాతవార్త:

రాష్ట్రం, జిల్లాలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి అని రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద ఇనాం భూముల పట్టాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్.జగన్ సీఎం అయిన తరువాత చుక్కల భూములకు విముక్తి కల్పించారని అలాగే 20 సంవత్సరాలు పైబడిన డీకేటీ భూములకు చట్టబద్ధంగా హక్కులు కల్పించిన ఘనత వైకాపా ప్రభుత్వానిదే అన్నారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులలో రైతుల పేర్లతో నమోదైన వడ్రంగి, మాల, ఇనాం, మంగళి, కుమ్మరి, చాకలి వంటి ఇనాం భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించి ఉత్తర్వులు జారీ కావడంతో రైతులకు ఈ భూములపై పూర్తి హక్కు కల్పిస్తూ వారికి పట్టాలు పంపిణీ చేయడం జరుగుతఉందన్నారు. దీని వల్ల రైతులు విద్యా, వైద్యం, వివాహం వంటి వాటికి విక్రయించుకోవచ్చని పంట రుణాలు కూడా పొందవచ్చన్నారు. దువ్వూరులో 1040 ఎకరాలు, 1026 మందికి రూ.19కోట్లు లబ్ధి చేకూరేలా ఇనాం భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించడం జరిగిందన్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. ఆర్‌బీకేల ద్వారా అన్ని సౌకర్యాలు ఉన్నాయని వినియోగించుకోవాలన్నారు. బాలింతల ద్వారా పెన్షన్లు ఇంటి వద్దకే అందజేస్తున్నామని, బియ్యం పంపిణీ కూడా వాహనాల ద్వారా చేస్తున్నామని జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలా మేలు జరుగుతుందని ఆయన్ను తిరిగి ఆశీర్వదించాలని కోరారు. రైతులకు భూముల పట్టాలు అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమాకుమారి, ఎంపీపీ జయచంద్రారెడ్డి, సర్పంచ్ చెంద్రాయుడు, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి పాల్గొన్నారు.

## మాతృ శిశు మరణాలను నియంత్రించాలి

– ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్. 11,12



రాయచోటి, జనవరి 24, ప్రభాత వార్త :

జిల్లాలో మాతృ, శిశు మరణాలు జరగకుండా నియంత్రించేందుకు అవసరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మాతృ, శిశు మరణాల నివారణపై వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పిహెచ్‌సిల పరిధిలో హైరిస్కు ప్రెగ్నెన్సీ ఉన్న వారిని గుర్తించడం లేదని, హై రిస్కు ఉన్న వారిని గుర్తించాలని, నిర్లక్ష్యం ఉండరాదన్నారు. క్షేత్ర స్థాయిలో ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, మెడికల్ అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలన్నారు. సిహెచ్‌సి, పిహెచ్‌సిలలో సమావేశం నిర్వహించినప్పుడు ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లకు మాతృ శిశు మరణాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలతో సమావేశాలు పెట్టుకొని మరణాలు సంభవించకుండా ఉండేటట్లు వారికి తెలియజేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్న హైరిస్క్ గర్భవతులను పరీక్షించి వారిని నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, డిఎంహెచ్ఓ డాక్టర్ కొండయ్య, డాక్టర్లు, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కులగణనకు అందరు సహకరించాలి

పులివెందుల రూరల్, జనవరి 24, ప్రభాతవార్త ః

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేకి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరు సహకరించాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో బుధవారం జరుగుతున్న కులగణనను కమిషనరు నరసింహారెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ప్రజలందరు వారి కులాల వివరాలకు వాలంటీర్లకు అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు లక్ష్మిభార్గవి, వైకాపా నాయకులు మధు, దశరథరామిరెడ్డి, చంద్రమౌలి, సంపత్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ క్యాంపెయిన్ల గురించి సీఎం జగన్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదం

వేంపల్లె, జనవరి 24, ప్రభాతవార్త ః



స్టార్ క్యాంపెయిన్ల గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ షర్మిలమ్మ, తులసిరెడ్డి, రఘువీరారెడ్డి, రుద్రరాజు, శైలజానాథ్‌లాంటి వాళ్లు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లు కాగా గోరంట్ల మాధవ్, కొడాలి నాని లాంటి వాళ్లు వైకాపా స్టార్ క్యాంపెయినర్లు అని ఆయన ఎద్దేవా చేశారు. మట్టిముంత తెచ్చి వెండిచెంబు దొంగలించినట్లు ఉంది జగన్ పాలన అని తులసిరెడ్డి విరుచుకుపడ్డారు. అమ్మఒడి నాన్నబుడ్డికి చాలడం లేదన్నారు. మద్యం, ఇసుక, సిమెంటు, పెట్రోలు, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. వైకాపా పాలనలో 8సార్లు కరెంటు బిల్లులు, 3సార్లు ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెరిగాయన్నారు. జగన్ ప్రభుత్వంపై రైతులు రగిలిపోతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా బాధితులందరు కాంగ్రెస్ పార్టీ ప్రచార రథసారధులని అన్నారు.

# బాలికల పరిరక్షణ అందరి బాధ్యత

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్



రాయచోటి, జనవరి 24, ప్రభాత వార్త :

బాలికల పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బుధవారం రాయచోటి డైట్ స్కూల్ వద్ద ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. డైట్ స్కూల్ నుంచి నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతఊ బాలికా సంరక్షణతో పాటు సాధికారత కల్పించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగ బద్దంగా బాలికలకు కల్పించిన హక్కులను గౌరవించాలాన్నారు. ఆడ పిల్లలను మగ పిల్లలతో సమానంగా అవకాశాలు మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు. భ్రూణ హత్యల నిరోధాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని వ్యతిరేకించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో బాలుర బాలికల మధ్య తేడాలు చూపవద్దన్నారు. చిన్నతనం నుంచే బాలికలకు అవకాశాలు కల్పించినప్పుడే సమాజంలో మార్పు సాధ్యం అవుతుందన్నారు. ఆడ పిల్లలకు ప్రభుత్వం పరంగా అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ర్యాలీలో డిఎంహెచ్ఓ డా.కె.కొండయ్య, ఐసిడిఎస్ వైద్య సిబ్బంది, డైట్‌స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో పెద్దశెట్టి పల్లె నేట్లపల్లి శివరామ్

మైదుకూరు రూరల్,జనవరి 24,ప్రభాతవార్త:



కర్నూల్ జిల్లా తెదేపా కార్యాలయంలో జరిగిన ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గం నుండి పెద్దశెట్టి పల్లె నేట్లపల్లి శివరామ్‌ను రాబిన్ శర్మ టీమ్ సూచించారు. తదనంతరం తిరుపతి తిరుమల మాజీ ఛైర్మన్ మరియు మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ని వెన్నుదట్టి ప్రోత్సహించి కార్యక్రమానికి వెళ్ళమని తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్ ను వెళ్లమని తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్‌ను ఆదేశించారు. కర్నూల్ జిల్లా తెదేపా అధ్యక్షులు బిటి నాయుడు అధ్యక్షతన శాసన మండలి సభ్యులు కంచం శ్రీకాంత్ ముఖ్య అతిథిగా జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి పెద్దశెట్టి పల్లె నేట్లపల్లి శివరామ్ మాట్లాడుతూ పార్టీ ఆదేశానుసారం బాబు ష్యూరిటీ.. భవిషత్ గ్యారంటీ,సూపర్ సిక్స్,ఓటర్ వెరిఫికేషన్ వంటి కార్యక్రమాలను బాధ్యతగా బూత్ ఇంచార్జి,యూనిట్ ఇంచార్జి,క్లస్టర్ ఇంచర్జీలతో కలిసి క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా నిర్వహించి.వైసీపీ ప్రభుత్వ అదినీతి,అక్రమాలను,అసమర్థ నిర్ణయాలను ప్రజల్లో ఎండగట్టి మైదుకూరు నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ని గెలిపించుకుంటామని శివరామ్ ప్రసంగించారు.

## అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

ప్రిన్సిపల్ రేఖ



రాయచోటి, జనవరి 24, ప్రభాత వార్త :

సమాజంలోని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే దేశం ఆర్థికంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని రాయచోటి ఆదరర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్. రేఖ అన్నారు. రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ బాలికా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆమె హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేదయుగం నుండి భారతదేశంలో స్త్రీలకు సముచిత స్థానం కల్పించారని, మధ్యయుగంలో స్త్రీలకు ఆదరణ లభించలేదని, ప్రస్తుత స్వతంత్ర భారతదేశంలో స్త్రీలకు సమానత్వం, హక్కులు, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై అన్ని విధాల ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. విద్యా, ఉద్యోగ రంగాల్లో స్త్రీలకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి దిశలో ముందడుగు వేయాలని సూచించారు. శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు సంచరిస్తుంటారని ప్రభోదిస్తూ, సభ్య సమాజంలో విద్యార్థినులలను క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్యను అభ్యసించాలని హితవు పలికారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ అకడమిక్ అంశాలపై పట్టు సాధించి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని మహిళా సాధికారతను సాధించాలని తెలియజేశారు.అనంతరం ప్రిన్సిపల్ రేఖను కళాశాల విద్యార్థినులు, మహిళా సిబ్బంది సన్మానించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ



రామాపురం, జనవరి 24, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన రామాపురంలోని శాఖ గ్రంథాలయాన్ని బుధవారం వైఎస్ఆర్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని సభ్యత్వ రుసుమును పెంచాలని సూచించారు. స్థానికంగా ఉన్న వారందరూ గ్రంథాలయాలకు వచ్చే విదంగా కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# క్రీడల్లో ఖ్యాతీ ముఖ్యమంత్రి ఆశయం

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 24 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడల ద్వారా క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని కల్పించేదిశగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె పంచాయతి జూనియర్ కళాశాల ఆవరణంలో సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను మెరుగైన క్రీడలతో వారిని మరింత ప్రోత్సాహకరంగా చేసేందుకే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని, వీటి ద్వారా క్రీడాకారులకు మరింత చక్కటి భవిష్యత్తును కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. క్రీడల ద్వారా ప్రాంతాలకు గుర్తింపు, దేహదారుఢ్యం, అంతర్జాతీయ ప్రఖ్యాతులు తదితర అంశాలు క్రీడాకారులకు అందుతాయని ఆయన అన్నారు. కొద్దిసేపు దార్ల చంద్రశేఖర్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, సిఐ మధుసూదన్‌రెడ్డిలు క్రికెట్ ఆడి క్రీడాకారులను, కళాకారులను ఉత్తేజపరిచారు. ముఖ్యంగా పాఠశాలలోని విద్యార్థులు ఎమ్మెల్యే ఆడుతున్న క్రీడను చూసి జేజేలు కొట్టారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రాజు, సర్పంచ్ గోపి, యజ్ఞం చంద్రశేఖర్, ఎంపిడిఒ జాషువా, పిఇటిలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల ఎదుగుదలతోనే సమాజం చైతన్యం

జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీలో వక్తలు

చిట్వేలి, జనవరి 24 ప్రభాతవార్త



ఆడపిల్లలను ఉన్నతంగా చదవించి స్వేచ్ఛగా ఎదగనిచ్చినప్పుడే వారు అద్భుతాలు సాధిస్తారని సమాజం చైతన్యవంతమవుతుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ రాజేశ్వరి పేర్కొన్నారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. విద్య, ఉద్యోగం, ఆరోగ్యం వంటి విషయాల్లో బాలురులకు సమానంగా బాలికలను ప్రోత్సహించినప్పుడే సంపూర్ణ ఎదుగుదల సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన సమాన హక్కులపై ప్రతి బాలిక అవగాహన కలిగి ఉండాలని, అది విద్యను అభ్యసించినప్పుడే సాధ్యమన్నారు. భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, లింగవివక్ష, బాలికలపై హింస, వరకట్న నిషేధం తదితర అంశాలను నిరోధించేందుకు మన ప్రభుత్వం కఠినమైన చర్యలను రూపొందించిందన్నారు. 1098కి ఫోన్ చేయడం ప్రతి బాలిక పూర్తి రక్షణ పొందవచ్చునని సిడిపిఒ రాజేశ్వరి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ఇందిరాగాంధీ భారత మొదటి మహిళ ప్రధానిగా ప్రమాణం చేసిన జనవరి 24 జాతీయ బాలికల దినోత్సవంగా నిర్వహించడం 2008 నుంచి కొనసాగుతూ ఉందన్నారు. ఆడపిల్లలు చదువు, ఉద్యోగంతోనే సమాజంలో గౌరవింపబడతారని, ప్రతి బాలిక ఉన్నత చదువులు అభ్యసించాలని పిలుపునిచ్చారు. 'భేటీ బచావో భేటీ బడావో' ప్రతిజ్ఞనను విద్యార్థులు ముక్తకంఠంతో నినదించారు. తదుపరి హైస్కూల్ నుంచి కొత్తబస్టాండు ప్రాంగణం వరకు విద్యార్థులచే నినాదాలు చేయిస్తూ ర్యాలీగా కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ గ్రేడ్-1 సూపర్‌వైజర్‌లు వసుంధరమ్మ, విజయకుమారి, విశాలాక్షి, గ్రేడ్-2 సూపర్‌వైజర్ సురేఖరాణి, హైస్కూల్ అధ్యాపక సిబ్బంది, అంగన్వాడి వర్కర్‌లు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతలో క్రీడానైపుణ్యం వెలికితీసేందుకే ఆడుదాం ఆంధ్రా

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త



యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధ వారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర ఫైనల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైస్కూల్ స్థాయిలో ప్రతిభ చూపినట్లు అయితే జిల్లాస్థాయికి చేరతారన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చాటితే రాష్ట్రస్థాయి వరకు వెళ్లవచ్చునన్నారు. ప్రతి క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా స్వీకరించి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి, తహశిల్దారు ఎం.సుబ్రమణ్యంరెడ్డి, ఎంపిడిఒ సరస్వతి,ఎంఇఒ సుబ్బరాయుడు, విశ్రాంత పిఇటి షామీర్‌బాషా, వైసిపి నేతలు రాముయాదవ్, జివి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేటలో జయహో బిసి కార్యక్రమం

ఖాజీపేట, జనవరి 24, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పత్తూరులో బుధవారం నాడు కడప పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు మేకల బాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి కడప పార్లమెంట్ టిడిపి జనరల్ సెక్రటరీ వికాస్ హరికృష్ణ,రాష్ట్ర టిడిపి తొగట వీర క్షత్రియ సాధికార సమితి కన్వీనర్ చక్రధర్,రాష్ట్ర టిడిపి జంగం సాధికార సమితి కన్వీనర్ కొండపల్లి ఉమాకాంత్,మండల టిడిపి అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, సర్పంచ్ కొంగాని వెంకట సుబ్బయ్య,బిసి సెల్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ తుట్టే రాము యాదవ్ మాట్లాడుతూ బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు అని తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాత బీసీలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లారని అన్నారు. ఒకేఒక వ్యక్తికి జిల్లాలో బిసి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ పుట్టా సుధాకర్ యాదవ్‌కు బాబు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నంద్యాల సుబ్బయ్య, సారె రామానాయుడు, నాగేష్, దాసరి శ్రీనివాసులు, పుల్లయ్యనాయుడు, కొత్తపేట శీను,మధు.వెంకట సుబ్బయ్య,నాయబ్,రామ పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ధృఢత్వాన్ని పెంచుతాయి

లక్ష రూపాయలు గెలుచుకున్న టీముకు అబినందనలు

తెలుగుదేశం యువనేత రితేష్ రెడ్డి

బద్వేలు, జనవరి24(ప్రభాతవార్త ):



క్రీడలు మానసిక ధృఢత్వాన్ని పెంచి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయని తెలుగుదేశం యువనేత రితేష్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని రితేష్ అన్న క్రికెట్ లీగల్ పోటీలను నిర్వహించగా 52 టీములు హాజరయ్యాయి. ఎస్‌బీవీఆర్ కళాశాల ఆవరణలో ఉన్న గ్రౌండ్‌లో ఈ పోటీలను వారం రోజుల పాటు నిర్వహించారు. బుధవారం ఫైనల్ మ్యాచ్ లో బద్వేలు రాయల్ బుల్లెట్స్ మరియు కాశినాయన మండలం ఆనంవారిపల్లెకు చెందిన ఎన్‌టీఆర్ ఆర్మీ టీమ్ తలపడగా ఫైనల్‌లో ఎన్‌టీఆర్ ఆర్మీ టీమ్ విన్నర్‌గా నిలిచి లక్షరూపాయలు గెలుపొందగా బద్వేలు రాయల్ బుల్లెట్ రన్నర్‌గా నిలిచి రూ.50 వేలు గెలుచుకున్నారు. మూడవ ప్రైజ్ రూ.25వేలు అందజేశారు.ఈ సందర్భంగా రితేష్ మాట్లాడుతూ భోగి పండుగ రోజు ఈ పోటీలు నిర్వహించి యువతలో క్రీడా ఉత్సవాన్ని నింపడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొనడం వలన యువతలో క్రీడోత్సాహంతో పాటు మానసిక ధృఢత్వం, శారీరక ధృఢత్వం పెరుగుతుందన్నారు. లక్ష రూపాయలు గెలుపొందిన ఆర్మీటీముకు అభినందనలు తెలిపారు. అలాగే రెండవ బహుమతి పొందిన రాయల్ బుల్లెట్స్‌కు అభినందనలు తెలుపుతూ విన్నర్‌కు, రన్నర్‌కు రితేష్‌రెడ్డి చేతుల మీదుగా ట్రోఫిని, చెక్కును అందజేశారు.

## బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో మౌనికారెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 24, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలకసంఘం పరిధిలోని 7వ వార్డు మదూరు రోడ్డు సంజీవనగర్ ప్రాంతాలలో బుధవారం నిర్వహించిన బాబుష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జి జీవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనికారెడ్డి, సోదరి హరితారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మిని మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు మధు, పుల్లయ్య, సురసుర శ్రీనివాసులు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, కరీముల్లా, పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్‌మొహిద్దీన్, మైనార్టీ నాయకులు కమాల్‌బాష, ద్వారకానగర్ కిట్టు, ద్వారకానగర్ సుధాకర్‌యాదవ్, శ్రీనివాసులరెడ్డి, ఆచార్ల కాలనీ మార్తల ప్రతాప్‌రెడ్డి, హోటల్ మధు టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## సమాజంలో రుగ్మతలను రూపుమాపేలా యువత చైతన్యవంతులు కావాలి

ప్రొద్దుటూరు, జనవరి 24, ప్రబాతవార్త:



సమాజంలోని రుగ్మతలనుయ రూపుమాపి చెడు మార్గాలను వదిలి సన్మార్గంలో నడిచేలా యువత చైతన్యవంతులు కావాలని జీవన జ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్ అమరనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నవసమాజ నిర్మాణం కోసం ఓ యువత మేలుకో పేరుతో జీవనజ్యోతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో 1వ పట్టణ పోలీస్‌స్టేషన్ కూడలి నుండి విజయ్‌కుమార్ కూడలి, రాజీవ్‌సర్కిల్ కూడలి మీదుగా శివాలయం కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జూనియర్ కాలేజి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు వేల సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జీవనజ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్ రామిరెడ్డి, కరస్పాండెంట్ అమరనాథరెడ్డి మాట్లాడుతూ ఓ యువత మేలుకో పేరుతో తాము నిర్వహించే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం యువత చెడు వ్యసనాలు, జూదం బారిన పడకుండా కాపాడుకునే విధానంలో తల్లిదండ్రుల పాత్ర, విద్యావిధానంలో స్కూల్లు, కాలేజిలదే ప్రధానపాత్ర పోసిస్తారన్నారు. యువత వ్యసనాలు, అసాంఘీక కార్యక్రమాల జోలికి వెల్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సినిమాలు అధికంగా చూడటం, సెల్‌ఫోన్‌లో ఆటలు ఆడటం వలన ఇబ్బందులు ఉన్నాయన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు,జూనియర్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేఓఆర్ఎంతో టెక్ వేద టెక్నాలజీస్ వారి అవగాహన ఒప్పందం

కడప, జనవరి 24, ప్రభాతవార్త:



కడప నగరములోని స్థానిక కేఓఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ వారు టెక్ వేద టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం చేసుకోవడం జరిగింది. తమ కాలేజీలో చదువుతున్న వివిధ విభాగాలకు చెందిన డిప్లమా, ఇంజనీరింగ్, ఎంబీఏ మరియు ఎంటెక్ విద్యార్థిని విద్యార్థులకు టెక్ వేద టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రస్తుత ఇండస్ట్రీస్ అనుగుణంగా నాలెడ్జ్ ఎక్స్చేంజ్, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్ట్స్, వివిధ అకాడమిక్ అవసరాలను అందజేయటం జరుగుతుంది. ఇందులో భాగంగా కాలేజీ కరస్పాండెంట్ లిఖితరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి అవగాహన ఒప్పందాలు విద్యార్థులకు ఇండస్ట్రీ అవసరాలను తీసుకోవడానికి ఇండస్ట్రీకి తగ్గట్టుగా తమను తాము తయారు కావడానికి దోహదపడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టెక్ వేద టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్, కళాశాల ప్రిన్సిపల్ జి లావణ్య, విభాగ అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలను పొందాలి

– ఓపి, ఐపి సేవలు పెరగాలి – ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి





రాయచోటి, జనవరి 24, ప్రభాత వార్త :

రోగులకు నాణ్యమైన వైద్య సేవలందించి ప్రజల మన్ననలను పొందాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. బుధవారం రాయచోటి వంద పడకల ఆసుపత్రిని ఆయన ఉదయం 9.15 గంటలకు అకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి గదులు, ఫార్మసీ, ల్యాబ్ ఫిజియో థెరపీ, నర్సింగ్ స్టేషన్లు తదితర విభాగాలను పరిశీలించారు. రోగులతో అందుతున్న వైద్య సేవలపై ఆరాతీశారు. వైద్యం, మందులు, ఆహారం పంపిణీ, పరిశుభ్రత తదితర వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అలాగే హాజరు పట్టికను పరిశీలించి వైద్యాధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రతి రోజూ ఓపి ఎంత మంది వస్తున్నారని అడగగా 600 మంది వస్తున్నారని వైద్యాధికారులు తెలిపారు. ఓపికి వెయ్యి మంది వచ్చేలా కృషి చేయాలని సూచించారు. చిత్తశుద్ధి, అంకితభావంతో సేవలు అందించి ప్రజలకు మరింత నమ్మకం పెంచేలా సేవలు అందించాలని కోరారు. అలాగే ప్రసవాల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. క్లిష్ట పరిస్థితుల్లో తప్ప ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయొద్దని సూచించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలతో పాటు ప్రాంగణంలో కూడా పరిశుభ్రత పెంపొందించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడు డా. టి. డేవిడ్ సుకుమార్‌కు ఆయన సూచించారు. బెడ్‌పై ప్రతిరోజూ బెడ్‌షీట్లు మార్చాలని ఆదేశించారు. అన్ని విభాగాలను నూతన భవనాలలోకి మార్చాలని సూచించారు. అవసరమైన విద్యుత్ సామర్థ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. ఆక్సిజన్ పైప్‌లైన్ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు బేపారి మహమ్మద్ ఖాన్, షబ్బీర్, శంకర్, వైద్యాధికారులు మహేశ్వరరాజు, రెడ్డి భాస్కర్‌రెడ్డి, లక్ష్మిప్రసాద్, కోటేశ్వరమ్మ, ఖదీర్, సిబ్బంది పాల్గొన్నారు.